

బ్రాహ్మణగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు ఝాన్సీ

## అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు నోముల ఝాన్సీ

గుర్రంపోడ్, నవంబర్ 25: రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు నోముల ఝాన్సీ అన్నారు. శనివారం మండలంలోని బ్రహ్మణగూడెం, పల్లినహడ్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే భగత్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, సర్పంచ్ బద్రి యాదయ్య, జక్కల భాస్కర్, గార్లపాటి రవి, కట్టెబోయిన రాంబాబు, కన్నెబోయిన సైదులు ఉన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నల్లగొండ అధ్యక్షుడు అనీస్

## మైనార్టీలంతా బీఆర్ఎస్ వైపే

- బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నల్లగొండ అధ్యక్షుడు అనీస్ ముక్తాధర్

త్రిపురారం, నవంబర్ 25: మైనార్టీలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని మైనార్టీ సెల్ నల్లగొండ అధ్యక్షుడు అనీస్ ముక్తాధర్ అనారు. శనివారం మండలం కేంద్రంలో ఆయన మైనార్టీ మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనీస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాకనే మైనార్టీల కోసం ఖబరస్థాన్‌లు, పాఠశాలలు, మసీదులు నిర్మించినట్లు తెలిపారు. పేదల వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే భగత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు దస్తగిరి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. గులాం రసూల్, మన్సూర్, సయ్యద్, రఫీ, నాగుల్‌మీరా, హుస్సేన్, సోని, జమాల్, జావెద్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేసిన పోలీస్ సిబ్బంది

త్రిపురారం, నవంబర్ 25: స్థానిక పోలీస్‌స్టేషన్ సిబ్బంది శనివారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేయాలని ఎన్నికల కమిషనర్ చెప్పడంతో సిబ్బంది ఓటు వేశారు.

# దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ

- కాంగ్రెస్‌కు ఓటేస్తే సంక్షేమ పథకాలకు పాతరే
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే భగత్‌కుమార్
- రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



ముప్పారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పక్కన ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

నిడమనూరు, నవంబర్ 25: పేద, మధ్య తరగతి వర్గాల సంక్షేమానికి అమలు చేసిన పథకాలతో తెలంగాణ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌తో కలిసి మండలంలోని సోమోరిగూడెం, ముప్పారం, గుంటుక గూడెం, వేంపాడు, బొక్కమంతల పహాడ్, ముకుందాపురం, ఇండ్లకోటయ్య గూడెం, తుమ్మడం, వల్లభాపురం, వడ్డెరి గూడెం, నారమ్మ గూడెం, రేగులగడ్డ, నిడమనూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల మహిళలు నృత్యాలతో తిలకం దిద్ది దారి పొడవునా ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే సంక్షేమ పథకాలకు పాతరేనని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తుందని హెచ్చరించారు. యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్ వంటి పథకాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని ముప్పయ్యేండ్లు పాలించిన జానారెడ్డి కనీసం గ్రామాల్లో సీసీ రోడ్లు వేయలేదని విమర్శించారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. దివంగత మాజీ ఎమ్మెల్యే ప్రారంభించిన వరద కాల్వను పదహారున్నరేండ్లు మంత్రిగా ఉన్న జానారెడ్డి ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలు ఆలోచించాలన్నారు. వరద కాల్వను దివంగత మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహ్మయ్య గెలిచిన తర్వాత వరద కాల్వ పూర్తికి చర్యలు తీసుకుని లక్ష ఎకరాలకు సాగు నీరందించారని గుర్తుచేశారు. అన్నం పెట్టే బీఆర్ఎస్‌ను కాదని, కాంగ్రెస్‌కు ఓటేస్తే నియోజకవర్గం అధోగతి పాలవుతుందన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేది తానేనని, మరో సారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎంపీపీ జయమ్మ, నాయకులు గుర్వయ్య యాదవ్, అంజయ్య యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు డేవిడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యపాల్, వెంకటేశ్వర్లు, మేరెడ్డి జైపాల్ రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస్, గుడిసె శంకరయ్య, అర్వ స్వాతిఅశోక్, రమేష్ యాదవ్, కేశ శంకర్, జంగిలి రాములు, నన్నెబోయిన రామలింగమ్మ, ఎంపీటీసీలు యాదయ్య, భాస్కరి నాగేంద్రనారాయణ, సంతోష్‌కుమార్, ముప్పారం దేవస్థాన కమిటీ ల చైర్మన్లు మేరెడ్డి వెంకటరమణ, లింగప్ప, శివ, ఉపేందర్, ఆలంపల్లి నరేష్, శ్రీనివాస్, కోటి, ప్రసాద్, మధు ఉన్నారు.



వేంపాడులో ప్రచారానికి హాజరైన జనం

### ఓటు అడిగే అర్హత కాంగ్రెస్‌కు లేదు

నాగార్జున సాగర్‌లో ఓటు అడిగే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ముప్పయ్యేండ్లు ప్రాతినిథ్యం వహించిన జానారెడ్డి నియోజకవర్గానికి చేసింది శూన్యమని ఎద్దేవా చేశారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేసేందుకు కార్యాచరణతో ఉందన్నారు. ప్రజల కోసం వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్‌ను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. నాగార్జున సాగర్ అభ్యర్థి నోముల భగత్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు.

### తెలంగాణను గుంటనక్కల పాలు చేయవద్దు

అమరవీరుల త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ పార్టీ గుంటనక్కల పాలు చేయవద్దని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ సూచించారు. కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి ఓటేస్తే మొగుడు మోటార్లు, పెండ్లాం స్టార్టర్ల కాడ కాపలా ఉండక తప్పదని హెచ్చరించారు. యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు కండ్ల ముందున్నాయని, మొసలి కన్నీరు కారుస్తూ ఓట్ల కోసం వస్తున్న కాంగ్రెస్ నక్కజిత్తులను చిత్తు చేయాలని ఆయన కోరారు.

# రెండున్నరేండ్లలోనే నియోజకవర్గం అభివృద్ధి

- ఎమ్మెల్యే భగత్ సతీమణి భవాని

హాలియా, నవంబర్ 25: రెండున్నరేండ్లలోనే నాగార్జునసాగర్ నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టిందని ఎమ్మెల్యే నోముల భగత్ సతీమణి భవాని అన్నారు. శనివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలసి ఆమె హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 4, 5, 6వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డులో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందజేశారు. హాలియాలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి భగత్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్, హాలియా పట్టణ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, ఆంజనేయులు, శివ, జానికి రాములు, ఆయా వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే భగత్‌ను గెలిపించాలి

త్రిపురారం: ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. శనివారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో, నీలాయగూడెం, రాగడప, త్రిపురారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్, జిల్లా నాయకులు కోటేష్‌యాదవ్, రైతుబంధు డైరెక్టర్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, వెంకటాచారి, నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జానయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సైదులు,దస్తగిరి, జంగిలి శ్రీనివాస్, కృష్ణ, శ్యాంసుందర్‌రెడ్డి, గుడిపాటి నగేష్, సయ్యద్, హరీష్, ధర్మారెడ్డి పాల్గొన్నారు.



హాలియాలో ప్రచారం చేస్తున్న ఎమెమల్యే నోముల భగతకుమార్ సతీమణి భవాని

### బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

తిరుమలగిరి(సాగర్): మండలంలోని అల్వాల, తిరుమలగిరి, జువ్విచెట్టు, మేగ్యాతండా, సపావత్ తండాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే భగత్‌కుమార్‌ను గెలిపిస్తా యని తిరుమలగిరి రామాలయ చైర్మన్ నాగెండ్ల వెంకట్‌రెడ్డి అన్నారు. జానకిరాములు, మహేశ్వ రం రాంబాబు, శాగం అంజిరెడ్డి, చవ్వా నాసర్‌రెడ్డి, దండెం శ్రీను, శంకర్ తదితరులున్నారు.



అల్వాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



త్రిపురారంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నీలాయగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు